క్లుప్తంగా

ముస్లింలు జగనన్నకు మద్దతుగా నిలవాలి


ప్రచారం చేస్తున్న బేగ్, ఇతర నాయకులు

పొదిలి: ముస్లింలు జగనన్నకు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచి మరోమారు సీఎంగా చేసుకోవాలని ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్ కోరారు. స్థానిక ఎన్‌జీఓ కాలనీలో స్థానిక బూత్ కమిటీ నాయకులతో కలిసి గురువారం ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. గతంలో వైఎస్సార్, ప్రస్తుతం జగనన్న ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం ఎటువంటి పథకాలు అమలు చేశారో గుర్తించాలన్నారు. మరింత సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం జగనన్నకు మద్దతు ఇవ్వాలన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని బేగ్ కోరారు. మాజీ ఎంపీటీసీ గౌసియా, వర్షం ఫిరోజ్, ఛోటా ఖాశీం, ముల్లా షకూర్, రోటీ యస్థానీ, షేక్ మజ్నువలి, కిల్లీ యస్థానీ, రోటీ రబ్బానీ, రోటీ ఖుద్దూస్, షేక్ ఖాదర్‌బాష (నల్ల శ్రీను), షేక్ జిలానీ, షేక్ మహబూబ్ వలి, షేక్ సైదా, షేక్ సుభానీ, షేక్ నసీరుద్దీన్, షేక్ రఫీ, షేక్ మహబూబ్‌బాషా, ముల్లా బాషా, ముల్లా మునీర్, రాయపాటి ఖాశీం పాల్గొన్నారు.

నాయుడిపల్లెలో ప్రచారం


నాయుడుపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ ఇందిర

తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని జెడ్పీటీసీ వెన్న ఇందిర హనుమారెడ్డి కోరారు. మండలంలోని నాయుడుపల్లిలో పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందించే అన్నా రాంబాబును గెలిపించుకుంటే నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. దైవభక్తి గల భాస్కర్‌రెడ్డిని గెలిపించుకుంటే జిల్లా మొత్తం అభివృద్ధి పథంలో నడిపిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు తవనం రఘురామ్‌రెడ్డి, మెట్టు కృష్ణారెడ్డి, గాలి పెద్ద వెంకటరెడ్డి, కుందురు చిన్నరాములు, మెట్టు వెంకటరెడ్డి, గాలి రంగారెడ్డి, మందటి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేస్తే మరింత మేలు


ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పద్మారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు

రాచర్ల: పేద వర్గాలకు మరింత లబ్ధి చేకూరాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అక్క పద్మారెడ్డి అన్నారు. మండల కేంద్రం రాచర్ల ఎస్సీ కాలనీ, జగనన్న కాలనీల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. రాచర్ల సర్పంచ్ సగినాల రాయలమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ డాక్టర్ బాషా, మాజీ సర్పంచ్‌లు సాదుల పాపిరెడ్డి, బందం శకుంతల, సూర పాండురంగారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, మండల ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టెం మార్క్, సూర పాండుంగారెడ్డి, యల్లా రంగస్వామి, సగినాల సాయిలు, యల్లా చంద్ర పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహనతో ఉండండి

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మార్కాపురం టౌన్: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలపై పీఓలు, ఏపీఓలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఓ, ఏపీఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలు మరమ్మతులకు గురైతే వెంటనే గుర్తించి సరిచేసుకోవాలని, లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే వాటికి పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈవీఎంలు తీసుకున్నప్పటి నుంచి పోలింగ్ అనంతరం తిరిగి అప్పగించేంత వరకూ చాలా భద్రంగా ఉంచాలని కోరారు. తహసీల్దార్ రవికుమార్, డీఎల్‌డీఓ సాయికుమార్, కమిషనర్ కిరణ్ పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమం జగనన్నకే సాధ్యం

- గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి


ఎన్నికల ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: రాష్ట్రంలోని అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కేపీ నాగార్జునరెడ్డికి మహిళలు హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఐదేళ్లలో కాలంలో చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ నవరత్నాల సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేశారని తెలిపారు. నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ప్రజలకు అదనపు ప్రయోజనాలు చేకూర్చేలా ఉన్నాయని తెలిపారు. చంద్రబాబునాయుడు ఆచరణకు సాధ్యం కాని మానిఫెస్టోను ఎన్నికల సందర్భంగా అబద్ధపు హామీలతో ప్రకటించారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల క్రితం ప్రకటించిన మానిఫెస్టోలో 99 శాతం పనులు నెరవేర్చారని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జగనన్న యథావిధిగా కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో మరింత అదనపు ప్రయోజనం కలిగించేలా మానిఫెస్టోను రూపొందించారని ప్రజలకు వివరించారు. గిద్దలూరు నియోజకవర్గాన్ని తాను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, సుభానీ, తిరుమలరాజు, మౌలాలీ, వైఎస్సార్ సీపీ నాయకులు బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, రామనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, ఉమాదేవి, జయరామిరెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి రజక సంఘ నాయకుల మద్దతు


కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న రజక సంఘ నాయకులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని గురువారం రజక సంఘం నాయకులు ఒంగోలు రోడ్డులోని కార్యాలయంలో కలిశారు. వైఎస్సార్ సీపీకి రజక సంఘం మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు కేపీ నాగార్జునరెడ్డికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ధోబీఖానాల మరమ్మతులు, కొంగలవీడురోడ్డులోని మడియాల స్వామి ఆలయం ఆవరణలో కల్యాణ మండపం వంటి ఇతర సమస్యలు పరిష్కరించాలని రజక సంఘం నాయకులు పాలకవీటి బాలచెన్నయ్య.. నాగార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రజక సంఘం వారికి జీవనోపాధిని ఏర్పాటు చేయడంలో తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని నాగార్జునరెడ్డి వారికి పూర్తి హామీ ఇచ్చారు. రజక సంఘం నాయకులు చీమలదిన్నె శ్రీకాంత్‌బాబు, కమలపాటి వెంకటేశ్వర్లు, సూరేపల్లె వెంకట్రావు, కన్న, రామకృష్ణ, సుబ్బారాయుడు, రామయ్య, చిన్న అంకయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


పిటికాయగుళ్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

బేస్తవారిపేట: మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పిటికాయగుళ్ల, మోక్షగుండం, బేస్తవారిపేట, నేకునాంబాద్, గలిజేరుగుళ్ల, పీవీ పురం, ఖాజీపురం, ఎంపీ చెరువు పంచాయతీల్లో ప్రచారం చేశారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వచ్చేందుకు, పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. లంచాలు, అవినీతి లేని పాలన అందించిన సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రతి ఇంటా సంక్షేమం


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి అరుణారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): ప్రతి ఒక్క కుటుంబానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేశారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగులవరంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చినట్లు పేర్కొన్నారు. మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపీపీ ఎం.వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ దండుగ సావిత్రి, ఎంపీటీసీ పిరికే గౌరీ, మాజీ సర్పంచ్ ఆవులయ్య, నాయకులు దండుగ వెంకటేశ్వరరెడ్డి, బస్ రంగారెడ్డి, బొబ్బ అంబిరెడ్డి, శ్రీను, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం


నర్సిరెడ్డిపల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

కంభం: మండలంలోని నర్సిరెడ్డిపల్లి పంచాయతీలో గురువారం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. పేదల పక్షపాతిగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జింకా సరస్వతి, జింకా రాధిక, లక్ష్మీదేవి, మధు, నారాయణ, శేఖర్, చిన్నతిరుపతి, కోటయ్య, శ్రీరంగం, శ్రీనివాసులు, నారాయణ, పెద్దిరాజు పాల్గొన్నారు.

ఎంతపని చేశావు చంద్రబాబు?


గొట్లగట్టులో బ్యాంకు వద్ద పింఛన్‌దారులు


స్టేట్ బ్యాంక్ వద్ద గుమిగూడిన వృద్ధులు

కొనకనమిట్ల: ఎంత పని చేశావు చంద్రబాబు, తమకు నిన్నటి వరకు ఒకటో తేదీనే ఠంఛన్‌గా వలంటీర్లు తెల్లవారే సరికి పింఛన్ సొమ్ము ఇచ్చేవారు నాయనా.. నీ కుట్రలతో వలంటీర్ల సేవలు నిలిచిపోగా ఇప్పుడు బ్యాంకులు, సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితికి తెచ్చావు.. ఇదేం మంచి పద్ధతి కాదు.. అంటూ టీడీపీ నేత చంద్రబాబు చేస్తున్న కుట్రలపై పింఛన్‌దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నెలానెలా ఇంటి వద్దే చేతికందుతున్న పింఛన్ సొమ్ములు చూసి మురిసిపోయిన అవ్వాతాతలకు మళ్లీ పాతరోజులు గుర్తుస్తాన్నాయి. మండలంలో 6500 మంది వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారు. వారికి నెలా నెలా కటో తేదీనే వలంటీర్ల ద్వారా ఇంటికి వెళ్లి పింఛన్ అందించే ఏర్పాట్లు ముఖ్యమంత్రి జగన్ వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి సరికొత్త సంప్రదాయాన్ని తీసుకరావటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. కానీ ఎన్నికల కోడ్ బూచిగా చూపి చంద్రబాబు కుట్రలు పన్ని వంటీర్లను పక్కన పెట్టించటంతో పింఛన్ పొందే లబ్ధిదారులు అతలాకుతలం అవుతున్నారు. బ్యాంకులు, సచివాలయాకు వెళ్లి పడిగాపులు కాస్తుండటం కనిపించింది. ముఖ్యంగా వయసుపైబడిన వారు, వికలాంగులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పింఛన్‌దారులు ఇదేం ఖర్మరా బాబు అంటూ చంద్రబాబుకు ఓటేస్తే నెలా నెలా ఇట్టాగే ఉంటుందేమో అంటూ పలువురు వాపోయారు.

బ్యాంకుల వద్ద పింఛన్‌దారుల ఇక్కట్లు

గిద్దలూరు రూరల్: చంద్రబాబు కుటిల రాజకీయాలకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఓటుబ్యాంకు పెరుగుతుందో అనే భయంతో వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించాడు. దీంతో పింఛన్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల ఆదేశాల మేరకు పింఛన్‌దారుల నగదు వారి అకౌంట్‌ల్లో జమ చేశారని తెలియడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ డబ్బుల కోసం గురువారం పట్టణంలోని బ్యాంకుల వద్ద పెద్ద ఎత్తున గుమిగూడి అతికష్టం మీద వారి అకౌంట్‌ల్లో ఉన్న నగదును తీసుకోగలిగారు. వృద్ధాప్యంలో హాయిగా ఇంటి వద్దనే కూర్చుని ఉంటే వలంటీర్లు వచ్చి చేతికి నగదు అందిస్తుంటే ఎంతో ఆనందంగా ఉండేది. కానీ ఈ విధంగా పింఛన్ డబ్బుల కోసం క్యూలో గంటల తరబడి వేచి ఉంటూ ఫించన్ తీసుకోవడం చాలా బాధాకరంగా ఉంటుంది. మా ఉసురు చంద్రబాబుకు తప్పకుండా తగులుతుందని చంద్రబాబుపై వృద్ధులు దుమ్మెత్తిపోస్తున్నారు.

కోర్టు ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి మేరిసారాదానమ్మ

గిద్దలూరు రూరల్: స్థానిక కోర్టు ఆవరణలో గురువారం చలివేంద్రాన్ని గిద్దలూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారాదానమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో కోర్టుకు వచ్చే కక్షిదారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.శేషశయనారెడ్డి పర్యవేక్షణలో నగర పంచాయతీ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. న్యాయవాదులు హిమశేఖర్‌రెడ్డి, ఉదయగిరి మల్లికార్జునరావు, ఉస్మాన్ షరీఫ్, శివాపురం భాస్కర్‌రావు పాల్గొన్నారు.

నేడు అన్నా ఎన్నికల ప్రచారం

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారం ఉంటుందని మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు కొనకనమిట్ల రామదూత క్షేత్రంలో పూజాకార్యక్రమాల అనంతరం పుట్లూరివారిపల్లి, కొనకనమిట్ల, స్టేషన్‌పల్లి, నాగరాజుకుంట, మునగపాడు, బసాపురం, ముమ్మాయపాలెం, బచ్చలకూరపాడు, మెట్టువారిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అన్నాకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శంకర్‌రెడ్డి కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు సబ్‌స్టేషన్ పరిధిలో బ్రేకర్ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ హనుమానాయక్ తెలిపారు. తర్లుపాడు, మీర్జపేట, కారుమానిపల్లి, చెన్నారెడ్డిపల్లిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీలోకి కొనసాగుతున్న చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా రాంబాబు


కేపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు

కొమరోలు: మండలంలో టీడీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పలువురు టీడీపీ నాయకులు గిద్దలూరు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాటిచెర్ల గ్రామ పంచాయతీ పరిధి ముత్రాసుపల్లె గ్రామానికి చెందిన సుమారు 10 టీడీపీ కుటుంబాలు నాగార్జునరెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాదం వేణుగోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: మార్కాపురం మండలం రాయవరంలో టీడీపీకి చెందిన 50 కుటుంబాల వారు గురువారం ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసానికి వచ్చి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వెంకటయ్య, బత్తుల లక్ష్మయ్య, అంజి, ఉప్పు వెంకటేశం, తమ్మిశెట్టి అంజి, ఉప్పు శ్రీను, రమణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంచి జరిగితేనే జగనన్నకు ఓటేయాలని కోరతామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు లయోలా చెంచిరెడ్డి పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, పక్కన జంకె వెంకటరెడ్డి

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి

- గ్రామాల్లో ఉత్సాహంగా సాగిన అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారం

కొనకనమిట్ల: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన సంక్షేమ రథసారధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మళ్లీ పట్టం కట్టి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. మండలంలోని సిద్ధవరం, చేరెడ్డివారిపల్లి, చెర్లోపల్లి, చినారికట్ల, పెదారికట్ల గ్రామాల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు చేస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు జంకె, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మండల పార్టీ నాయకులకు స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అన్నా మాట్లాడుతూ అలివికాని హామీలతో మేనిఫెస్టో తయారు చేసిన చంద్రబాబు నాయుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తాడని విమర్శించారు. కేవలం అధికారం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను బీజేపీ తిరస్కరించిందన్నారు. 2024లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తానని ఇచ్చిన మేనిఫెస్టోకు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొనానరు. టీడీపీ అభ్యర్థి గ్రామాలకు వెళ్లి మీరు ఓటెయ్యకపోతే తానుండనని, మళ్లీ మీకు కనిపించనని అంటున్నాడని, కనిపించని వాడికి ఓటేందుకు వెయ్యాలో ఒకసారి ఆలోచించాలని అన్నా ప్రజలను కోరారు. మీలో ఒకడిగా ఉంటూ జగనన్న సారథ్యంలో మీ సమస్యలను పరిష్కరించేందు మీకు సేవకుడిగా ఉండేందుకు అన్నా రాంబాబుతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనానాయణరెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రావినూతల మరియమ్మ ఇమ్మానియేలు, జి.అనూరాధ వెలుగొండయ్య, బొజ్జా చెంచయ్య, ఎంపీటీసీ సభ్యులు మీరావలి, ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి, ఎస్.రసూల చెన్నకిష్టయ్య, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు కంకణాల రమేష్, గోనుగుంట్ల శ్రీనివాసులు ఎస్సీ, బీసీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, కట్టా రమణయ్య, నాగిరెడ్డి, బాలంకయ్య, వై.శ్రీను, రాంబాబు, ఎం.కొండారెడ్డి, జి.ఓబులరెడ్డి, కె.నాగార్జునరెడ్డి, ఏ.కృష్ణారెడ్డి, బి.నాగిరెడ్డి, ఏ.కొండారెడ్డి పాల్గొన్నారు.

అన్నా, చెవిరెడ్డిలను గెలిపించండి


ప్రచారంలో ఓట్లు అడుగుతున్న అన్నా అనూష

మార్కాపురం: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అన్నా రాంబాబును గెలిపించాలని ఆయన కోడలు అన్నా అనూష కోరారు. గురువారం పట్టణంలోని 20, 21 వార్డుల్లో కౌన్సిలర్లు షేక్ సలీం, షేక్ భానులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో ఏపీతో పాటు ఒంగోలు, మార్కాపురం నియోజకవర్గాలు అభివృద్ధి చెందాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందన్నారు. మార్కాపురానికి మెడికల్ కాలేజీ, వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం, పట్టణ నడిబొడ్డున షాదీఖానా, జిల్లా వైద్యశాల అభివృద్ధి, పట్టణ అర్బన్ హెల్త్‌సెంటర్ ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలన్నీ జగనన్న ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. మార్కాపురం పట్టణంలో వివిధ వార్డుల్లో సిమెంటు రోడ్ల ఏర్పాటు, వీధిలైట్లు, డ్రైనేజీ, చెరువు కట్టపై లైటింగ్ సిస్టం, మార్కాపురం పట్టణానికి రూ.22.50 కోట్లతో తాగునీటి పథకం ఇంకా రైతులందరికీ వ్యవసాయ సీజన్‌లో రైతు భరోసా, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చేయూత, ఆసరా వంటి పథకాలన్నీ కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న అందించారన్నారు. భవిష్యత్తులో ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిందేనన్నారు. అన్నా రాంబాబుకు సామాజిక సేవ తప్ప మరో ఆలోచన లేదన్నారు. ఆమె వెంట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, నాలి రజనీ, పోరుమామిళ్ల విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు దుర్గ, కరీంబాషా, షాదీఖానా కమిటీ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్ బుశెట్టి నాగేశ్వరరావు, పత్తి కృష్ణ, రఘుపతి శివ, రసూల్ పాల్గొన్నారు.

అన్నా రాంబాబును గెలిపిద్దాం

- మున్సిపల్ కౌన్సిలర్ల ప్రచారం


ప్రచారంలో చైర్మన్ కృష్ణ, ఇస్మాయిల్, హర్షిత

మార్కాపురం: వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును గెలిపించి మార్కాపురాన్ని అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత, 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత, 30వ వార్డు కౌన్సిలర్ నాగఅరుణ, 32వ వార్డు కౌన్సిలర్ షేక్ షెక్షావలి, 15వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సుంకయ్య, 11వ వార్డు కౌన్సిలర్ దేవ కరుణమ్మ, కాటమయ్య, కూరాటి చెన్నకేశవులు, 3వ వార్డు కౌన్సిలర్ అంబడిపూడి బాలచెన్నమ్మలు కోరారు. ఆయా వార్డుల్లో గురువారం వారు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. మంచి వ్యక్తిత్వం నిజాయితీ, దైవభక్తి, సహాయం చేసే అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపిస్తే జిల్లాతో పాటు మార్కాపురం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా నేత సుష్మితా భూషణ్ కుమారి పాల్గొన్నారు.

బాబును నమ్మితే నట్టేట మునిగినట్లే

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, సానికొమ్ము


ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పొదిలి: రాష్ట్ర ప్రజలను మరోసారి వంచించేందుకు చంద్రబాబు నాయుడు మాయ మాటలతో మన ముందుకు వస్తున్నారని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి చెప్పారు. గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వారు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ బాబును నమ్మితే మరోమారు నట్టేట మునుగుతారనే విషయం ప్రజలు గమనించుకోవాలన్నారు. మాయ మేనిఫెస్టోతో కొత్త రంగులు వేసుకుని వస్తున్నారని విమర్శించారు. కరోనా మహమ్మారి విజృంభించినా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మరింత అభివృద్ధి–సంక్షేమం కోసం జగనన్నకు మద్దతుగా నిలవాలన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మందలపు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఆవుల చంద్రశేఖరరెడ్డి, కీసరి నాగేశ్వరరెడ్డి, చాంద్‌బాష, కరీముల్లా, రోటీ యస్థానీ, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి


చైతన్యను సన్మానిస్తున్న సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు

తర్లుపాడు: సీఎం వైఎస్ జగన్‌పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య స్పష్టం చేశారు. గురువారం మండలంలోని తుమ్మలచెరువులో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన, ఇప్పటి సీఎం వైఎస్ జగన్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఎవరి హయాంలో మంచి జరిగిందో ఆలోచనచేసి ఓటు వేయాలన్నారు. సర్పంచ్ షాజహాన్ రసూల్, రావి బాబు, అబ్దుల్ షరీఫ్, ఫైజుల్, రావి సాయిరెడ్డి, ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, కొట్టు పీరా, అబ్దుల్‌లు కృష్ణ చైతన్యకు భారీ క్రేన్ సహాయంతో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ముందుగా దర్గాలో పూజలు చేశారు. పలువురు మహిళలు కృష్ణచైతన్యకు హారతులిచ్చారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్దమస్తాన్, సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, పార్వతి రమేష్‌రెడ్డి, నాయకులు మందా కొండారెడ్డి పాల్గొన్నారు.